# కారుకు ఓటేస్తేనే మరింత అభివృద్ధి

- గులాబీ జెండా..పేదలకు అండ
- ఎన్ని కుట్రలు చేసినా బీఆర్ఎస్‌దే విజయం
- పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి
- పెద్దపల్లి మండలంలో విస్తృత ప్రచారం



పెద్దపల్లి కమాన్: రాఘవాపూర్‌లో ఎన్నికల ర్యాలీలో ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, కార్యకర్తలు

పెద్దపల్లి కమాన్, నవంబర్ 18: కారుకు ఓటేస్తేనే మరింత అభివృద్ధి సాధ్యం..గులాబీ జెండాయే నిరుపేదలకు అండ' అని పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ఉద్ఘాటించారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు పన్నినా తన గెలుపు ఖాయమని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. శనివారం పెద్దపల్లి మండలం రాఘవాపూర్, గుర్రాంపల్లి, మారేడుగొండ, హనుమంతునిపేట గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఆయాచోట్ల దాసరికి మహిళలు, కార్యకర్తలు మంగళహారతులు ఇచ్చి, పూలుజల్లుతూ ఘన స్వాగతం పలికారు. రాఘవాపూర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామస్తులు, కార్యకర్తలతో కలిసి గ్రామంలో భారీ ర్యాలీ తీశారు. ఇంటింటా తిరుగుతూ కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించారు. అనంతరం మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. గత పాలకులకు స్వప్రయోజనాల కోసం పని చేశారని విమర్శించారు. తొమ్మిదిన్నర ఏళ్లలో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామన్నారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని పథకాలను రాష్ట్రంలో అమలు చేస్తున్నారని తెలిపారు. రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, దళితబంధు, బీసీ బంధు, కేసీఆర్ కిట్లు ఇలా ఎన్నో స్కీంలను అమలు చేస్తున్నారని చెప్పారు. బీఆర్ఎస్ మళ్లీ గెలిస్తే మహిళలకు ప్రతి నెలా రూ. 3వేలు అందిస్తామని, రూ. 400 గ్యాస్ సిలిండర్, ఆసరా పింఛన్లు రూ. 5వేలు, దివ్యాంగుల ఫించన్ రూ. 6వేలు, రైతుబంధు రూ. 16 వేలు, ఆరోగ్యశ్రీ గరిష్ట పరిమితి రూ. 15లక్షల వరకు పెంచుతామని తెలిపారు. రేషన్ కార్డులందరికీ సన్నబియ్యం ఇస్తామని, రూ. 5లక్షల బీమా వర్తింపజేస్తామని తెలిపారు. కాంగ్రెస్ ఎన్ని దొంగ హామీలు ఇచ్చినా ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి తనను అసెంబ్లీకి పంపించాలని కోరారు. బీఆర్ఎస్ సీనియర్ నేతలు సీ సత్యనారాయణరెడ్డి, వేముల రామ్మూర్తి, ఎంపీపీ బండారి స్రవంతీ శ్రీనివాస్, బీఆర్ఎస్వీ జిల్లా కో-ఆర్డినేటర్ కొయ్యడ సతీశ్, మండల పార్టీ అధ్యక్షుడు మర్కు లక్ష్మణ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జడల సురేందర్, నాయకులు తాడిశెట్టి శ్రీకాంత్, రామస్వామి, అంతగిరి కొమురయ్య, గాండ్ల సదయ్య, పాల చంద్రయ్య, గుంటి రమేశ్, రమేశ్, జనగామ సదయ్య, వొడ్నాల శంకరయ్య, కల్లెపల్లి సదయ్య, రవి, దూలం సతీశ్, కోనేటి సదయ్య, తాడిశెట్టి సదయ్య, కొడపత్రి శ్రీనివాస్, సందీప్, ఏనుగుల మల్లయ్య, సదయ్య, కుంట శివకుమార్, మదిరె మల్లయ్య, పొలవేన కొమురయ్య, బొడ్డు మల్లయ్య, కాసుల సతీశ్ పాల్గొన్నారు.

# నేడు మంథని, పెద్దపల్లిలో ఎమ్మెల్సీ కవిత పర్యటన



సభా ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న ఏసీపీ తుల శ్రీనివాస రావు

- పెద్దపల్లిలో రోడ్‌షో
- రామగిరి, కాటారంలో బహిరంగ సభలకు హాజరు
- అన్ని ఏర్పాట్లు చేసిన నాయకులు

పెద్దపల్లి/ మంథని/రామగిరి, నవంబర్18: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆదివారం పెద్దపల్లి, మంథనిలో పర్యటించనున్నారు. మంథని నియోజకవర్గంలోని మధ్యాహ్నం ఒంటి గంటకు కాటారంలోని గారెపల్లి ప్రతిపాదిత మినీ స్టేడియంలో, సాయంత్రం 4 గంటలకు రామగిరి మండలం సెంటినరి కాలనీలోని వాణి స్కూల్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేయనున్న బహిరంగ సభల్లో పాల్గొని ప్రసంగించనున్నారు. ఇందుకు మంథని బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్, భూపాలపల్లి జడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణి, మంథని బల్దియా చైర్‌పర్సన్ పుట్ట శైలజ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు అన్ని ఏర్పాట్లు చేశారు. నియోజకవర్గానికి వస్తున్న ఎమ్మెల్సీ కవితకు భారీ స్వాగతం పలకడంతో పాటు బైక్ ర్యాలీ కార్యక్రమాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. నియోజకవర్గంలోని మంథని, ముత్తారం, రామగిరి, కమాన్‌పూర్, మహాముత్తారం, మహదేవపూర్, పల్మెల, మల్హర్, కాటారం మండలాల్లోని ప్రజలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు కోరుతున్నారు. మంథనిలో పర్యటన అనంతరం సాయంత్రం 5:30 గంటలకు పెద్దపల్లికి చేరుకుంటారు. ఇక్కడ రోడ్‌షో నిర్వహించి జెండా కూడలి వద్ద ప్రజలనుద్దేశించి ప్రసగించనున్నారని పెద్దపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి వెల్లడించారు. పట్టణంతో పాటు నియోజక వర్గంలోని ప్రజలు పెద్దసంఖ్యలో తరలిరావాలని కోరారు. మండలంలోని సెంటినరీ కాలనీ వాణి సెకండరి పాఠశాల గ్రౌండ్‌ను శనివారం గోదావరిఖని ఏసీపీ తుల శ్రీనివాస రావు పరిశీలించారు.

# బీఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ నాయకులు

- ధర్మపురి బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో చేరిక



బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో చేరిన ఖిలావనపర్తి కాంగ్రెస్ కార్యకర్తలు

ధర్మారం, నవంబర్ 18: మండలంలోని ఖిలావనపర్తికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేశారు. సామంతుల శేఖర్, కనకట్ల శేఖర్, గుజ్జేటి నరేశ్, సాగంటి హరీశ్, సాగంటి అరవింద్, కొండబత్తుల ప్రవీణ్, మోతె నవీన్, మోతె తేజ, గూడూరి అంజి, సాగంటి స్వామి, కనకట్ల అజయ్, సాగంటి అజయ్, గుజ్జేటి హరీశ్, సుంకరి అంజి, సామంతుల హరీశ్, మోతె అంజి, భూతగడ్డ సురేశ్, ధర్మారంకు చెందిన బత్తిని శంకరయ్య, చామనపల్లికి చెందిన నర్సయ్య, కుమార్ శనివారం ధర్మపురిలోని పార్టీ ఆఫీసులో ధర్మపురి బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్ సమక్షంలో గులాబీ పార్టీలో చేరారు. వీరికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఖిలావనపర్తి సర్పంచ్ సాగంటి తారాకొండయ్య, ఎంపీటీసీ మోతె సుజాత- కనుకయ్య, ఆర్‌బీఎస్ మండల కోఆర్డినేటర్ పాకాల రాజయ్య, గ్రామ కోఆర్డినేటర్ జంగిలి గట్టుస్వామి, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మోతె అంజయ్య, నాయకుడు కాంపల్లి తధితరులు రాజయ్య పాల్గొన్నారు.

# అడ్లూరి అనుచిత వ్యాఖ్యలపై ఆగ్రహం

- ఖండించిన బీఆర్ఎస్ రెడ్డి సంఘం నాయకులు
- ఎన్నికల్లో గుణపాఠం చెబుతామని హెచ్చరిక



ధర్మారంలోని మండల పార్టీ కార్యాలయంలో మాట్లాడుతున్న పార్టీ రెడ్డి నాయకులు

ధర్మారం, నవంబర్ 18: ధర్మపురి కాంగ్రెస్ అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ రెడ్డి వర్గీయులపై అనుచిత వ్యాఖ్యలు చేయడంపై బీఆర్ఎస్ రెడ్డి సంఘం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన ఆయన మాటలను తీవ్రంగా ఖండించారు. శనివారం ధర్మారంలోని బీఆర్ఎస్ ఆఫీసులో విలేకరులతో మాట్లాడారు. రెడ్డి వర్గీయులను దుర్భాషలాడడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. గతంలోనూ యాదవులపై అడ్లూరి నోరుపారేసుకున్నాడని గుర్తుచేశారు. ఇది మరువకముందే రెడ్డిలపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రాజకీయాల్లో ఉన్నప్పుడు హుందాగా మాట్లాడాలని హితవు చెప్పారు. ఆయనకు జగిత్యాల డీసీసీ పదవి, పార్టీ టికెట్ ఇప్పించింది తమ సామాజిక వర్గానికి చెందినవారేనన్నారు. ఓట్ల కోసం దిగజారితే తగిన బుద్ధి చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు. సమావేశంలో ప్యాక్స్ చైర్మన్లు ముత్యాల బలరాంరెడ్డి, నోముల వెంకట్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, ఆర్‌బీఎస్ మండల అధికార ప్రతినిధి గుర్రం మోహన్‌రెడ్డి, బొమ్మారెడ్డిపల్లి ఎంపీటీసీ గాగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, నర్సింగాపూర్, బంజేరుపల్లి గ్రామాల సర్పంచులు సురకంటి శ్రీనివాస్‌రెడ్డి, కల్లెం గంగారెడ్డి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కోమటిరెడ్డి మల్లారెడ్డి, నాయకులు గాగిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, కల్లెం హన్మంత రెడ్డి,పాలమాకుల ఉపేందర్ రెడ్డి,పాలమాకుల మహేందర్ రెడ్డి, గుజ్జుల మహేందర్‌రెడ్డి, ముదుగంటి శ్రీనివాస్‌రెడ్డి, కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బద్దం తిరుపతిరెడ్డి, గుర్రం రత్నాకర్‌రెడ్డి, గడ్డం మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పాలనలోనే మైనార్టీలకు మేలు

- ఓటు బ్యాంకుగానే చూసిన కాంగ్రెస్
- మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్
- కమాన్‌పూర్‌లో ముస్లింల ఆత్మీయ సన్మానం



కమాన్‌పూర్; పుట్టమధుకు పూలదండ వేసి ఆత్మీయ సత్కారం చేస్తున్న ముస్లీం మైనార్టీ నాయకులు

కమాన్‌పూర్, నవంబర్ 18: బీఆర్ఎస్ పాలనలోనే ముస్లిం మైనార్టీలకు మేలు జరిగిందని మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ అన్నారు. కాంగ్రెస్ వారిని ఓటు బ్యాంకుగా వాడుకొని ఎన్నికలు కాగానే వదిలేస్తుందని మండిపడ్డారు. శుక్రవారం రాత్రి కమాన్‌పూర్‌లో ముస్లిం మైనార్టీలు పుట్ట మధూకర్‌కు ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి మధూకర్ మాట్లాడారు. తెలంగాణలో అన్నదమ్ముల్లా కలిసిమెలిసి ఉండే హిందూముస్లింల మధ్య కాంగ్రెస్, బీజేపీలు చిచ్చుపెడుతున్నాయని ఆరోపించారు. ముస్లింలు అప్రమత్తంగా ఉండి ఆ రెండు పార్టీల కుట్రలను తిప్పికొట్టి మంచి చేస్తున్న బీఆర్ఎస్‌కు అండగా నిలువాలని విజ్ఞప్తిచేశారు. బీఆర్ఎస్‌ను గెలిపిస్తే నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ముస్లింలకు మైనార్టీ బంధు కింద రూ. లక్ష సాయం అందజేస్తామని హామీ ఇచ్చారు. కాగా ఈ సందర్భంగా ముస్లింలు బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన గెలుపునకు కృషి చేస్తామని చెప్పారు.